క్లుప్తంగా

నూతన ఎస్సైను కలిసిన నాయకులు



ఎస్సైను అభినందిస్తున్న నాయకులు

యద్దనపూడి: ఇటీవల మండల నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన కట్టా అనూక్‌ను మండలంలోని పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు శనివారం పోలీస్ స్టేషన్‌లో మర్యాద పూర్వకంగా కలిసి అభినందించారు. శాలువాలు, పూలమాలలు, బొకేలతో సన్మానించారు. ఎస్సైని కలిసిన వారిలో మండల జేసీఎస్ కన్వీనర్ ధూళిపాళ్ల వేణు, రావూరి వేణుబాబు, ముప్వల రాంబాబు, గోరంట్ల సాంబయ్య, జంపాని కోటి సుబ్బారాయుడు, వల్లేరు బాలకోటేశ్వరావు, పావులూరి శ్రీనివాసరావు, యన్నం శ్రీను, ఆనంద్, కోదూరి నాగరాజు, మారెళ్ల శ్రీధర్, తూబాటి వెంకటేష్, రాజేష్‌ఖన్నా, నల్లపునేని వీరేంద్ర, జాగర్లమూడి సుబ్బారావు, తదితరులు ఉన్నారు.

రైతు ఆత్మహత్య

బల్లికురవ: అప్పుల బాధతో రైతు పొలంలోనే పురుగు మందుతాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన శనివారం మండలంలోని గుంటుపల్లి, గ్రామం నుంచి ముక్తేశ్వరం వెళ్లే రోడ్డులోని పొలాల్లో జరిగింది. పోలీసుల వివరాల మేరకు.. గుంటుపల్లి గ్రామానికి చెందిన మాదాల శ్రీనివాసరావు (40)కు ఆరు ఎకరాల పొలం ఉంది. మరో నాలుగు ఎకరాలు కౌలుకు తీసుకున్నాడు. మొక్కజొన్న, వరి సాగు చేశాడు. రెండు నెలలుగా అకాల వర్షాలతో పండించిన పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. బ్యాంకులు, ప్రైవేటు వ్యాపారుల వద్ద తెచ్చిన అప్పులు సుమారు రూ.25 లక్షల వరకు ఉన్నాయని మృతుడి భార్య భూలక్ష్మి తెలిపారు. పంటలు దెబ్బతినటంతో అప్పులు ఎలా తీర్చాలని ప్రతి రోజు తనలో తాను మదనపడుతూ ఉండేవాడని, తాను ధైర్యం చెప్తున్నా ఆత్మహత్యకు పాల్పడ్డాడని భూలక్ష్మీ కళ్లనీళ్ల పర్యంతమైంది. భార్య ఫిర్యాదు మేరకు ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అకాల వర్షంతో రైతుల ఇబ్బందులు



మిర్చి పంటపై కప్పిన టార్పాలిన్ కవర్

జే.పంగులూరు: శనివారం మండలంలో కురిసిన అకాల వర్షాంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. అప్పటి వరకు ఎండ, ఉక్కపోతుగా ఉన్న వాతావరణం ఉన్నటుండి ఒక్కసారిగా ఉరుములు, మెరుపులతో వర్షం మొదలైంది. దీనితో మిర్చి, మొక్కజొన్న రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కొంత మంది రైతులు పట్టలు కప్పేలోపే వర్షం వచ్చింది. చాలా మంది రైతుల మిర్చి, మొక్కజొన్న తడిచిపోయింది.

ప్రజా వ్యతిరేక బీజేపీని సాగనంపుదాం

జే.పంగులూరు: ప్రజా వ్యతిరేక, నిరంకుశ కేంద్రంలో ఉన్న బీజేపీని సాగనంపుదాం, దేశాన్ని కాపాడుకుందాం అనే నినాదంతో ఏప్రిల్ 14 నుంచి 30 వరకు దేశం అంతా సీపీఎం (ఐ) ప్రచార భేరి నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా శనివారం ప్రచారభేరి పంగులూరు గ్రామంలో నిర్వహించారు. కార్యక్రమంలో ముందుగా కళాకారులు బీజేపీ పాలనపై డప్పులతో పాటలు పాడి ప్రజలకు అర్థం అయ్యే విధంగా వివరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆపార్టీ రాష్ట్ర సెక్రటరీ డీ రమాదేవి మాట్లాడుతూ దేశంలో ప్రజా స్వామ్యం ప్రమాదంలో పడిందన్నారు. ప్రతి వ్యక్తి గొంతెత్తి కేంద్ర ప్రభుత్వం దుర్మార్గాలను నిలదీయాల్సిన సమయం వచ్చిందన్నారు. కార్యక్రమలో సీపీఎం జిల్లా కార్యదర్శి గంగయ్య, సీఐటీయూ జిల్లా కార్యదర్శి మల్లారెడ్డి, సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

జస్టిస్ మన్మథరావును కలసిన న్యాయవాదులు

చీరాల రూరల్: ఏపీ హైకోర్టు న్యాయమూర్తి, ఉమ్మడి ప్రకాశం జిల్లాల పోర్ట్‌ఫోలియో జడ్జి, జస్టిస్ డాక్టర్ కె. మన్మథరావును చీరాల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తికి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గౌరవ రమేష్‌బాబు పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. న్యాయపరమైన అంశాలను గురించి కొద్దిసేపు మాట్లాడినట్లు ఆయన తెలిపారు. న్యాయమూర్తిని కలిసిన వారిలో సీనియర్ న్యాయవాది బండారుపల్లి హేమంత్ కుమార్, శ్రీకాంత్ ఠాకూర్, రావుల రమేష్ కుమార్, గోలి బాలప్రసాద్ మూర్తి, మేరుగ రవి కుమార్, నాశన రాము, ఆసోది సతీష్ రెడ్డి ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే మౌలిక వసతులు

కారంచేడు: మీ బిడ్డల బంగారు భవిష్యత్తు కోసం పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని ఎంఈవో ఎంవీ సత్యన్నారాయణ అన్నారు. శనివారం ఆయన మండల కేంద్రమైన కారంచేడు యూపీ పాఠశాలలో హెచ్ఎం సాబీరున్నీసా అధ్యక్షతన జరిగించిన తల్లిదండ్రుల సమావేశంలో మాట్లాడారు. గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ హంగులు దిద్దుకున్నాయన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలుతో
ప్రజల్లో ఆదరణ

- నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆమంచి కృష్ణమోహన్
- 'మా నమ్మకం నువ్వే జగన్' లో భాగంగా భారీ ర్యాలీ

చినగంజాం/కారంచేడు:

వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజల్లో పార్టీపై మరింత ఆదరణ పెరిగిందని పర్చూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆమంచి కృష్ణమోహన్ పేర్కొన్నారు. 'మా నమ్మకం నువ్వే జగన్–జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమం విజయవం అవడంతో శనివారం బైక్ ర్యాలీ నిర్వహించారు. కారంచేడు నుంచి పర్చూరు బొమ్మల సెంటర్ వరకు జరిగిన ర్యాలీలో వందలకు పైగా ద్విచక్రవాహనాలు, కార్లు పాల్గొనగా వేలాదిమంది కార్యకర్తలు వెంట ఉన్నారు. బైక్ ర్యాలీలో ఇన్‌చార్జ్ కృష్ణమోహన్ స్వయంగా బైక్‌ను నడిపి కార్యకర్తలలో హుషారు నింపారు. బొమ్మల సెంటర్‌లోని దివంగత నేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బొమ్మల సెంటర్‌లో చలివేంద్రాన్ని ప్రారంభించి ప్రజలకు, కార్యకర్తలకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి ప్రజలకు దగ్గరయిందని, జగన్‌కు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేని ప్రతిపక్ష మీడియా పార్టీలోని చిన్న తప్పులను భూతద్దంలో పెద్దవిగా చూపిస్తూ విమర్శించారు. సీఎం జగన్ కార్యకర్తలను నమ్ముకుంటే చంద్రబాబు కేవలం మీడియాను నమ్ముకున్నారని ఎద్దేవా చేశారు. అభివృద్ధి పనులు చేపట్టడం కోసమే జగన్ అప్పు తెస్తే అవసరం లేకపోయినా చంద్రబాబు రెండున్నర లక్షల కోట్లు అప్పు ఎందుకు తీసుకురావాల్సి వచ్చిందని సమాధానం చెప్పాలని ఆయన ప్రశ్నించారు. నియోజకవర్గంలో పర్యటిస్తుంటే ఎక్కడా కూడా ప్రజావ్యతిరేకత కన్పించడం లేదన్నారు. కార్యక్రమంలో సాధించిన విజయాలతో కూడిన ప్లకార్డులను వారు ఆవిష్కరించారు.



సమావేశంలో మాట్లాడుతున్న నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆమంచి కృష్ణమోహన్



కారంచేడు నుంచి పర్చూరుకు బైక్ ర్యాలీలో పాల్గొన్న పార్టీ కార్యకర్తలు

కార్యక్రమంలో పర్చూరు నియోజక వర్గంలోని జెడ్పీటీసీలు, ఎంపీపీలు, మండల కన్వీనర్‌లు, గ్రామ సర్పంచ్‌లు, వార్డు మెంబర్‌లు, గృహ సారథులు, వివిధ హోదాల్లో ఉన్న ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మండలాల కన్వీనర్‌లు కఠారి అప్పారావు, పఠాన్ కాలేషావలి, బండారు ప్రభాకరరావు, ఎంపీపీ నీరుకట్టు వాసుబాబు, శివరామరెడ్డి, కొండూరి గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ చేరుద్దాం..

రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అందించే అన్ని రకాల సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ చేర్చేలా ప్రతి ఒక్కరం కృషి చేద్దామని ఆమంచి అన్నారు. శనివారం ఆయన వేటపాలెం మండలం పందిళ్లపల్లిలోని ఆయన స్వగృహం నుంచి పర్చూరు వెళ్తూ మార్గ మధ్యంలో కారంచేడు నుంచి భారీ బైక్ ర్యాలీలో పాల్గొన్న కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం విజయవంతం కావడంతో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ఎంపీపీ నీరుకట్టు వాసుబాబు, పర్చూరు మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ జువ్వా శివరామప్రసాద్, దగ్గుబాటి రామకృష్ణల ఆధ్వర్యంలో వందల సంఖ్యలో కార్లు, ద్విచక్రవాహనాలతో వందల మంది కార్యకర్తలతో తరలివెళ్లారు. కార్యక్రమంలో మండల కోఆప్షన్ మెంబర్ ముల్లా నూర్ అహ్మద్, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు కొర్రపాటి అనీల్, సర్పంచ్‌లు మోటాని మధుసూదనరావు, చల్లా సుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్‌లు కారుమూడి సుబ్బారెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు యార్లగడ్డ పాపారావు, యార్లగడ్డ శ్రీకాంత్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతు శ్రేయస్సే సొసైటీ లక్ష్యం



కార్యవర్గాన్ని అభినందిస్తున్న శాప్‌నెట్ చైర్మన్ చైతన్య

అద్దంకి: సొసైటీ కార్యవర్గం రైతుల శ్రేయస్సు కోసం పనిచేయాలని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, వైఎస్సార్ సీపీ అద్దంకి నియోజకవర్గ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. సంతమాగులూరు మండలంలోని సజ్జాపురం గ్రామంలో శనివారం నిర్వహించిన సొసైటీ కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దీనిలో భాగంగా సొసైటీ అధ్యక్షుడిగా షేక్ మహబూబ్ సుభాని, డైరక్టర్లుగా పసుపులేటి భాస్కరరావు, గంధం నాగేశ్వరరావు ప్రమాణం చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ అడవి శ్రీనివాసరావు, మండల నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఆమోదం

అద్దంకి రూరల్: ఎండల తీవ్రత దృష్ట్యా తాగునీటికి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని అద్దంకి మున్సిపల్ ఎల్ ఎస్తేరమ్మ అన్నారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాలులో మున్సిపాలిటీ సాధారణ సమావేశం నిర్వహించారు. సమావేశానికి చైర్మన్ అధ్యక్షత వహించారు. సమావేశంలో అజెండాలో పొందుపరిచిన 68 అంశాలను రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అర్జున్‌రావు చదివి సభ్యులకు వివరించారు. చలివేంద్రాల ఏర్పాటు, వార్డుల్లో అవసరమైన ప్రతి చోట సీసీ రోడ్ల నిర్మాణం, నీటి ఎద్దడి ఉన్న వార్డుల్లో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరాకు కావాల్సిన నిధుల మంజూరుకు చేయాలని ఏకగ్రీవంగా సభ్యులు ఆమోదించారు. జగనన్న కాలనీలో వసతుల ఏర్పాటుకు కావాల్సిన నిధుల మంజూరు కూడా కౌన్సిల్ ఆమోదించింది. సమావేంలో 68 అంశాలు ఆమోదం పొందినట్లు చైర్మన్ తెలిపారు. కార్యక్రమంలో ఏఈ రోహిణి, టౌన్ ప్లానింగ్ అధికార నారాయణరావు, మేనేజర్ బీ. శ్రీదేవి, కౌన్సిలర్‌లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.



అజెండాలోని అంశాలను చదువుతున్న ఆర్ఐ అర్జున్‌రావు

బడుగు, బలహీన వర్గాలకు అండగా వైఎస్సార్ సీపీ

- మీడియా సమావేశంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ వెంకటేష్

చీరాల రూరల్: బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలిచేది, వారి అభివృద్ధికి పాటుపడేది సీఎం జగన్ మోహన్‌రెడ్డి అని వైఎస్సార్ సీపీ చీరాల నియోజకవర్గ ఇన్‌చార్జ్ కరణం వెంకటేష్ అన్నారు. శనివారం రామకృష్ణాపురంలోని క్యాంప్ కార్యాలయంలో 'జగనన్నే మా భవిష్యత్తు' మెగా పీపుల్స్ సర్వే కార్యక్రమంపై ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. సీఎంగా జగనన్న ప్రమాణం చేసిన నాటి నుంచి ఈ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కోసం అహర్నిశలు కష్టపడుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఏ మాత్రం విశ్రాంతి ఇవ్వకుండా వారితో కూడా నవ్వుతూ పనిచేయిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా పరుగులు పెట్టిస్తున్నాడని కొనియాడారు. అలానే జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని చేపట్టిన నాటి నుంచి ఇప్పటి వరకు వార్డు వలంటీర్ దగ్గర నుంచి గృహ రథసారథులు, సచివాలయ సిబ్బంది అందరిని మమేకం చేస్తూ ప్రతిరోజు ఇంటింటికి తిరుగుతూ వారికి ప్రభుత్వ పథకాలు వివరిస్తున్నామని చెప్పారు. నియోజకవర్గంలో 73000 వేలకుపైగా గృహాలను కలిసినట్లు చెప్పారు. మన నియోజకవర్గంతో పాటు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో కార్యక్రమాన్ని నాయకులు, కార్యకర్తలు, కౌన్సిలర్లు, ఎంతో నిబద్ధతగా పనిచేసి విజయవంతం చేశారన్నారు. మన రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశంలోని మరే రాష్ట్రంలో కొనసాగంలేదని ఆయన ఘంటా పథంగా చెప్పారు. త్వరలో జరగునున్న ఎన్నికలలో జగనన్న చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను మనసులో పెట్టుకుని తనను మీ సొంత బిడ్డలా భావించి అత్యధిక మెజార్టీతో ఆశీర్వదించాచలని ఆయన కోరారు. సమావేశంలో రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ మల్లి వైష్ణవి, మున్సిపల్ కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నియోజకవర్గ ఇన్‌చార్జ్ వెంకటేష్

ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సీఎం జగనన్నే



బైక్ ర్యాలీలో పాల్గొన్న కృష్ణ చైతన్య, నాయకులు

- రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య
- 'జగనన్నే మా భవిష్యత్' విజయోత్సవ ర్యాలీ

అద్దంకి/అద్దంకి రూరల్: సీఎం జగన్ మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మెగా పీపుల్స్ సర్వే కార్యక్రమంలో ప్రజలందరూ జగనన్నను మళ్లీ సీఎంను చేసేందుకు సిద్ధంగా ఉన్నారని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య పేర్కొన్నారు. శనివారం స్థానిక బంగ్లా నుంచి భవాని సెంటర్ మీదుగా 20వ వార్డులోని వైఎస్సార్ విగ్రహం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 'జగనన్నే మా భవిష్యత్' ద్వారా రూ.1.45 కోట్ల కుటుంబాలకు నాయకులు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్ ఇళ్లకు వెళ్లి స్వయంగా కలిసి వారి అభిప్రాయలు తెలుసుకున్నారన్నారు. దేశంలోని ఏరాష్ట్రంలో ఇంత ధైర్యం ఉన్న సీఎం ఒక్క జగనే అన్నారు. నియోజకవర్గంలో 14 రోజులు జరిగిన కార్యక్రమం ద్వారా 84, 678 కుటుంబాల ఇంటింటికి తిరిగి కలిశారన్నారు. వీరిలో 56858 మంది నుంచి మిస్‌కాల్స్ చేశారని చెప్పారు. జగనన్న పాలనలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారన్నారు. అనంతరం కృష్ణ చైతన్య ర్యాలీలో బైక్ నడిపి అందిరిని ఉత్తేజపరిచారు. కార్యక్రమంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈర్యాలీలో అద్దంకి మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ జ్యోతి హనుమంతరావు పంగులూరు మండల కన్వీనర్, యర్రం శ్రీనివాసరెడ్డి, బల్లికురవ మండల కన్వీనర్ చింతల పేరయ్య, కొరిశపాడు మండల కన్వీనర్ సాధినేని మస్తానయ్య, మున్సిపల్ చైర్మన్ ఎల్ ఎస్తేరమ్మ, వైస్‌చైర్మన్ పద్మేష్, కాకాని రాధకృష్ణమూర్తి, సందిరెడ్డి రమేష్, స్థానిక నాయకులు పాల్గొన్నారు



సమావేశంలో మాట్లాతున్న రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్ బాచిన కృష్ణచైతన్య

సచివాలయ భవనం ప్రారంభం..

సచివాలయ ఏర్పాటుతో గ్రామంలోనే సకల సేవలు ప్రజలకు అందుతున్నాయని కృష్ణచైతన్య అన్నారు. సంతమాగులూరు మండలంలోని గురిజేపల్లిలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ ఎక్కడా ఎవరికి రూపాయి చెల్లించే పని లేకుండా సచివాలయంలోనూ అన్ని సేవలు అందుతున్నాయని చెప్పారు. కార్యక్రమంలో మండల జడ్పీటీసీ అడవి శ్రీనివాసరావు, మండల స్థాయి నేతలు, పార్టీలోని వివిధ విభాగాలకు చెందిన నేతలు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా పథకాలు

- గడప గడపలో కృష్ణచైతన్య

బల్లికురవ: సచివాలయ, వలంటీర్ వ్యవస్థ ఏర్పాటుతో అవినీతికి అస్కారం లేకుండా అర్హతే ప్రామాణికంగా, పార్టీలకు అతీతంగా సీఎం జగన్ మోహన్‌రెడ్డి సుపరిపాలన అందిస్తున్నారని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, అద్దంకి వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యాక్రమంలో భాగంగా శనివారం రెండోరోజు మండలంలోని కొప్పరపాలెం గ్రామంలోని ఎస్సీ, బీసీ కాలనీలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాల బ్రోచర్లు అందజేసి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. నవరత్నాల పథకాలతో ప్రతి ఇంటా లబ్ధితో జగనన్న సంతోషాలు నింపారన్నారు. కార్యక్రమంలో బాపట్ల జిల్లా రైతు అధ్యక్షుడు, మండల కన్వీనర్ చింతల పేరయ్య, ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మీ, స్థానిక నేతలు వల్లంరెడ్డి అంజిరెడ్డి, యాత్రకుల వెంకటేశ్వర్లు, .కొండెద్దు వీరనారాయణ, గన్నమనేని సీతారెడ్డి, వెంకటరామిరెడ్డి, జక్కం అంజిరెడ్డి, పెద్దిరెడ్డి కోటి రెడ్డి, ప్రత్తిపాటి అక్కయ్య, కోయిలముడి ఏసోబు, బండారు పిచ్చయ్య, కంభంపాటి భూషయ్య, చింతల శ్రీనివాసరావు, ఎంపీడీవో సీహెచ్ కృష్ణ, పాల్గొన్నారు.



పథకాల బ్రోచర్ అందజేస్తున్న చైతన్య

క్రీడా దుస్తులు పంపిణీ

చినగంజాం: నియోజకవర్గ స్థాయిలో వేటపాలెంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొంటున్న జట్టుకు ఆసోది భీమారెడ్డి మెమోరియల్ సభ్యులు శనివారం క్రీడా దుస్తులను అందజేశారు. మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ఆసోది బ్రహ్మానందరెడ్డి స్వగృహంలో నిర్వహించిన దుస్తుల పంపిణీలో దేవరకొండ సుబ్బారావు, తుమ్మలపెంట శ్రీనివాసరావులు క్రీడాకారులకు అందజేశారు. దుస్తులను మొత్తం 16 మంది క్రీడాకారులకు వాటిని అందజేశారు. కార్యక్రమంలో మరపాల నాగార్జున, మూలగాని నరసింహారెడ్డి, నాగబాబు, కిషోర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరు వ్యక్తులపై దాడి

అద్దంకి రూరల్: తన భార్యను ఎందుకు దూషించావని అడిగినందుకు ఓ వ్యక్తి ఇద్దరిపై దాడి చేశాడు. ఈఘటన శనివారం రాత్రి మండలంలోని కలవకూరు గ్రామంలో చోటుచేసుకుంది. అందిన వివరాల మేరకు.. మండలంలో కలవకూరు గ్రామానికి చెందిన కుంచాల చినకోటయ్య భార్యను ఆదే గ్రామానికి చెందిన వ్యక్తి దూషించాడని వెళ్లి అడగగా ఆవ్యక్తి చినకోటయ్యపై వెంట వచ్చిన లక్ష్మయ్యపై దాడి చేశాడు. దాడిలో చినకోటయ్య, లక్ష్మయ్యలకు గాయలయ్యాయి. స్థానికుల సమాచారంతో 108 వాహనంలో అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

పట్టణాభివృద్ధికి ఎమ్మెల్యే తోడ్పాటు

- కౌన్సిల్ సమావేశంలో అభివృద్ధి పనులకు ఆమోదం

చీరాల రూరల్: పురపాలక సంఘ పరిధిలోని అన్ని వార్డులలో ఉన్న సమస్యలను ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణమూర్తి సహకారంతో పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని, ఆయన అందిస్తున్న తోడ్పాటుతో పట్టణాభివృద్ధి శరవేగంగా జరగుతుందని మున్సిపల్ ఇన్‌చార్జ్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు అన్నారు. శనివారం సాయంత్రం స్థానిక మున్సిపల్ కార్యాలయం సమావేశ మందిరంలో జైసన్‌బాబు అధ్యక్షతన కౌన్సిల్ అత్యవసర సమావేశం జరిగింది. చైర్మన్ జంజనం శ్రీనివాసరావు అనారోగ్య కారణంతో సమావేశానికి హాజరుకాకపోవడంతో వైస్ చైర్మన్ సమావేశాన్ని నడిపించారు. అజెండాలో మొత్తం 30 అంశాలు పొందపరచగా అజెండాలోని 17, 18 అంశాలను రద్దు చేయగా 23, 27 అంశాలను వాయిదా వేశారు. ఈ సందర్భంగా పలువురు కౌన్సిలర్లు పలు సమస్యలను సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. 25 వార్డు కౌన్సిలర్ పాపిశెట్టి సురేష్, తదితర కౌన్సిలర్లు పలు సమస్యలను లేవనెత్తారు. కార్యక్రమంలో కమిషనర్ రామచంద్రారెడ్డి, డీఈ ఏసయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశానికి అధ్యక్షత వహించిన ఇన్‌చార్జ్ చైర్మన్ జైసన్‌బాబు

బీసీ కులగణన చేయాలి

అద్దంకి రూరల్: బీసీల కులగణన చేపట్టాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకరరావు అన్నారు. బాపట్ల జిల్లా పర్యటనలో భాగంగా శనివారం అద్దంకి వచ్చిన ఆయన విలేకర్లతో మాట్లాడారు. 2011లో ప్రతిపక్షంలో ఉన్న బీజేపీ బీసీ కులగణన చేస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి బీసీ గణన విషయంలో నిర్లక్ష్యం చేయటం మంచిదికాదన్నారు. బీసీలు సామాజిక అభివృద్ధి సాధించాలంటే జనగణన చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జువ్వా శివరాం ప్రసాద్, జిల్లా కార్యదర్శి బాపట్ల రవికుమార్, అద్దంకి బీసీ నాయకులు గద్దం శ్రీనివాసరావు, పసుపులేటి శ్రీనివాసరావు, గద్దం అయ్యప్ప స్వామి తదితరులు పాల్గొన్నారు.

పూనూరికి గుడ్ సమారిటన్ పురస్కారం

అద్దంకి: చైతన్య మహిళా మండలి ఆధ్వర్యంలో చైతన్య బధిరుల ఆశ్రమ పాఠశాల పేరుతో ప్రిన్సిపాల్ పూనూరి ఆరోగ్యం గత 25 సంవత్సరాల నుంచి దివ్యాంగులకు అందిస్తున్న సేవలకు గుడ్ సమారిటన్ పురస్కారం లభించింది. అవార్డును ఆమెకు ది అమెరికన్ యూనివర్సిటీ, సౌత్ ఇండియన్ చాప్టర్ పీస్ ప్లాంటర్ ఇండియా కో ఆర్డినేటర్ రెవరెండ్ జోసెఫ్ చేతుల మీదుగా ఈ నెల 28న విజయవాడలోని వీ కన్వెన్షన్‌లో అందుకున్నారు. మహిళగా అనేక ఆటంకాలు, ఇబ్బందులు ఎదుర్కొంటూ సమాజ సేవలో సుదీర్ఘ కాలం కొనసాగిస్తున్నందుకు పురస్కారాన్ని ప్రదానం చేశారు. అవార్డు పొందిన ప్రిన్సిపాల్ పూనూరి ఆరోగ్యాన్ని పట్టణానికి చెందిన పలువురు ప్రశంసించారు.

పాల ట్యాంకర్ డ్రైవర్‌కు తీవ్రగాయాలు

మార్టూరు: జాతీయ రహదారిపై శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో పాల ట్యాంకర్ డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డాడు. యద్దనపూడి 108 సిబ్బంది వివరాల మేరకు.. చిలకలూరి పేట నుంచి అద్దంకి మండలం బొమ్మనంపాడు కేంద్రానికి వెలుతున్న పాల ట్యాంకర్ డ్రైవర్ నాయుడు సుధీర్‌బాబు మార్టూరు ఫ్లై ఓవర్‌పై ముందు వెళ్తున్న మరో లారీని బలంగా ఢీ కొట్టాడు. ప్రమాద తీవ్రతకు సుధీర్‌బాబు ఎడమ కాలు విరిగి కుడి కాలికి సైతం గాయం కాగా లారీ క్యాబిన్‌లో ఇరుక్కుపోయాడు. 108 సిబ్బంది క్యాబిన్ నుంచి సుధీర్ బాబును స్థానిక ప్రభుత్వాసుపత్రిలో ప్రథమ చికిత్స చేయించి అనంతరం ఒంగోలు కిమ్స్ ఆసుపత్రికి తరలించారు. మార్టూరు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

విధులు ఆటంకపరిచారని ఫిర్యాదు

బల్లికురవ: గ్రామ సచివాలయంలో విధులు నిర్వహిస్తుండగా తన విధులకు ఆటంకపరిచారని బల్లికురవ గ్రామ సచివాలయ సెక్రటరీ ఎన్ కుమారస్వామి శనివారం స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. శుక్రవారం సచివాలయంలో విధుల్లో ఉండగా గ్రామానికి చెందిన పావులూరి ఏడుకొండలు, గొట్టిపాటి కిషోర్, షేక్ బాజీ వలి, సచివాలయానికి వచ్చి టేబుల్‌పై ఉంచిన వార్డు సభ్యుల సంతకాల రిజిస్టర్‌ను తీసుకుని అందులో సంతకాలను కొట్టివేసి బెదింపులతో భయభ్రాంతులకు గురిచేశారని సెక్రటరీ ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు ఎస్సై వీ. వేమన విచారణతో కేసు నమోదు చేశారు.

అట్రాసిటీ కేసు నమోదు...

బల్లికురవలోని ఎస్టీ కాలనీలో సిమెంట్ రోడ్లకి ఇరువైపులు సైడు కాలువలు నిర్మిస్తుండగా పనులు చేయనీయకుండా అడ్డుకున్నారని కాలనీకి చెందిన మల్లా మహాలక్ష్మయ్య శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుతో ఏడుకొండలు, కిషోర్, షేక్ బాజీవలీపై అట్రాసిటీ కేసు కూడా నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

కుట్టుమిషన్, ట్రై సైకిల్ పంపిణీ

మార్టూరు: స్థానిక అమ్మ అనాథ ఆశ్రమంలో దాతలు శనివారం పేదలకు అన్నదానం నిర్వహించి పేద మహిళలకు కుట్టుమిషన్‌లు, దివ్యాంగునికి ట్రై సైకిల్, గొడుగులు, పంపిణీ చేశారు. బాపట్ల విశ్వ బ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి దంతనాల కనకరత్నాచారి, పద్మావతి దంపతులు తమ కుమారుడు మనోజ్ జన్మదినం సందర్భంగా ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు మచ్చాబాబు, ఆశ్రమ నిర్వాహకుడ గుంటుపల్లి చందు, సాంబశివరావు పాల్గొన్నారు.